SRI GAYATRI AYURVEDIC MULTI SPECIALITY CENTRE
GIAYS
శ్రీ గాయత్రి ఆయుర్వేదిక్ మల్టీస్పెషాలిటీ సెంటర్

D.No. 58-15-124, Santhinagar, NAD 'x' Road, Visakhapatnam-530016. Ph : 9247011553
Email: srigayatriayurvedavskp@gmail.com

APTEL RNI NO: 62061/2015

# వార్తావళి

తెలుగు దినపత్రిక

వివాహ మరియు గృహ సంబంధమైన శుభ ముహూర్తములు మరియు పుట్టిన తేది, సమయం, పుట్టిన ప్రాంతం నక్షత్రములు బట్టి జాతకములు వ్రాయబడును
బులుసు వెంకట సుబ్రహ్మణ్యం
M.A. Astrology
#135/B,Sector-3, Ukkunagaram, Vizag-32
e*mail : bulusu333@gmail.com
Ph : 70320 34001, 85001 59006

విశాఖపట్నం : ఆదివారం 4 అక్టోబర్ 2020 | ఎడిటర్ : బులుసు వెంకట సుబ్రహ్మణ్యం | VAARTAVALI TELUGU DAILY | పేజీలు : 8 | రూ. 1.00 | సంపుటి 5 | సంచిక 221

## ముగిసిన ఈసీ గంగిరెడ్డి అంత్యక్రియలు



**పులివెందుల, వార్తావళి, అక్టోబర్ 3:** డాక్టర్ ఈసీ గంగిరెడ్డి అంత్యక్రియలు ముగిశాయి. అశ్రునయనాల మధ్య కుటుంబ సభ్యులు కన్నీటి వీడ్కోలు పలికారు. సమాధుల తోట వద్దకు అంత్యక్రియలు నిర్వహించారు. కడసారి పేదల డాక్టర్‌ను చూసేందుకు జనం భారీగా తరలివచ్చారు. అంతిమ యాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు. కాగా, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గంగిరెడ్డి.. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. ఆయన సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి తండ్రి. ఆయన పులివెందులలో ప్రముఖ వైద్యులు. ఈయనకు పేదల డాక్టర్‌గా మంచి గుర్తింపు ఉంది. 2001-2005లో పులివెందుల ఎంపీపీగా కూడా పనిచేశారు. 2003లో రైతులకు రబీ విత్తనాల కోసం పులివెందుల నుంచి కడప కలెక్టరేట్ వరకూ ఈసీ గంగిరెడ్డి పాదయాత్ర చేశారు.

**ఈసీ గంగిరెడ్డికి సీఎం జగన్ నివాళి**

డాక్టర్ ఈసీ గంగిరెడ్డి భౌతికకాయానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. కడప విమానాశ్రయానికి చేరుకున్న సీఎం జగన్.. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా పులివెందులకు చేరుకున్నారు. మధ్యాహ్నం జరగనున్న తన మామ ఈసీ గంగిరెడ్డి అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. ఈసీ గంగిరెడ్డి పార్థివ దేహానికి డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మంత్రులు ఆదిమూలం సురేష్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు భూమన, శ్రీకాంత్‌రెడ్డి, తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి, డీసీ గోవిందరెడ్డి, గౌతమ్‌రెడ్డి నివాళర్పించారు. ఈసీ గంగిరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. కాగా.. గంగిరెడ్డి సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి తండ్రి. ఆయన పులివెందులలో ప్రముఖ వైద్యులు. ఈయనకు పేదల డాక్టర్‌గా మంచి గుర్తింపు ఉంది. 2001-2005లో పులివెందుల ఎంపీపీగా కూడా పనిచేశారు. 2003లో రైతులకు రబీ విత్తనాల కోసం పులివెందుల నుంచి కడప కలెక్టరేట్ వరకూ ఈసీ గంగిరెడ్డి పాదయాత్ర చేశారు.


(మిగతా 8వ పేజీలో)

## లక్ష దాటిన కరోనా మరణాలు



**న్యూఢిల్లీ :** దేశంలో కరోనా వైరస్ తీవ్ర స్థాయిలో విజృంభిస్తోంది. పాజిటివ్ కేసులతో పాటు మరణాల సంఖ్యా పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వైరస్ పురుడుపోసుకుని దాదాపు పదినెలలకు పైగా కావస్తున్నా ఇప్పటి వరకు వ్యాక్సిన్ అందుబాటులోకి రాకపోవడం కలవర పెడుతోంది. ఈ ఏడాది జనవరిలో భారత్‌లోకి ప్రవేశించిన మహమ్మారి.. ప్రజలపై పంజా విసురుతోంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గణాంకాల ప్రకారం.. దేశంలో కరోనా వైరస్ మరణాల సంఖ్య లక్ష దాటింది. కోవిడ్ ధాటికి ఇప్పటి వరకు 1,00,842 ప్రాణాలు కోల్పోయినట్లు కేంద్ర వైద్యారోగ్యశాఖ శనివారం విడుదల చేసిన హెల్త్ బులిటెన్‌లో పేర్కొంది. గడిచిన 24 గంటలలో కరోనా సోకి 1069 మంది మృతి చెందడం అధికారులను, ప్రభుత్వాలను తీవ్ర కలవరానికి గురిచేస్తోంది. ఇక దేశ వ్యాప్తంగా పాజిటివ్ కేసుల సంఖ్య 64,73,545కి చేరింది. తాజాగా ఒక్కరోజులోనే 79,476 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. గడిచిన 24 గంటలలో వైరస్ నుంచి కోలుకుని 75,628 మంది డిశ్చార్జ్ అయ్యారు. దీంతో ఇప్పటి వరకు డిశ్చార్ అయిన వారి సంఖ్య 54,27,706కి చేరడం కొంత ఊరట కలిగిస్తోంది. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 9,44,996 యాక్టీవ్ కేసులు ఉన్నాయి. కరోనా రోగుల రికవరీ రేటు 83.84 శాతంగా నమోదు కాగా.. మొత్తం కేసులలో యాక్టివ్ కేసుల శాతం 14.60 శాతం ఉంది. ఇక గడచిన 24 గంటలలో 11,32,675 కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఇప్పటి వరకు 7,78,50,403 పరీక్షలు నిర్వహించినట్లు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ పేర్కొంది.

## నిందితులను వెంటనే ఉరితీయండి



**ఢిల్లీ :** ఉత్తరప్రదేశ్ హత్రాస్ ఘటనలో దోషులను వీలైనంత త్వరగా ఉరితీయాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ అన్నారు. ఈ విషయంలో యూపీ ప్రభుత్వాన్ని చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నాను అని తెలిపారు. వారికి విధించే శిక్షతో అలాంటి నేరం చేయాలన్న ఆలోచన కూడా రాకూడదు. ఆ బిడ్డ ఆత్మకు శాంతి లభించాలని దేవుడిని ప్రార్థిస్తున్నా అంటూ సీఎం పేర్కొన్నారు. హత్రాస్ నిర్భయ ఘటనపై యూపీ ప్రభుత్వతీరుకు నిరసనగా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ ,భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్‌తో కలిసి ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష పార్టీ నాయకులు సహా వందలాది మంది ప్రజలు నిరసన గళం వినిపించారు. ఇంత దారుణమైన నేరం జరిగినా అక్కడి ప్రభుత్వం స్పందించక పోవడం వారి నేర చరిత్రకు అద్దం పడుతుందని సిపిఐ (ఎం) నాయకుడు సీతారాం ఏచూరీ అన్నారు. యోగి ఆదిత్యనాథ్‌కు అధికారంలో కొనసాగడానికి హక్కు లేదంటూ విమర్శించారు. కాగా ఉత్తర్‌ప్రదేశ్‌లోని హత్రాస్‌కు చెందిన 20 ఏళ్ల యువతిపై నలుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన విషయం విదితమే. పొలంలో పనిచేసుకుంటున్న బాధితురాలిని లాక్కెళ్లి చిత్ర హింసలకు గురిచేసి లైంగిక దాడికి పాల్పడ్డారు. నాలుక కోసి, వెన్నెముక విరిగేలా రాక్షసంగా వ్యవహరించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆమెకు తొలుత అలీఘర్‌లో చికిత్స అందించినా ఫలితం లేకపోవడంతో, ఢిల్లీలోని సఫ్దార్‌జంగ్ ఆస్పత్రికి తరలించారు. పక్షవాతంతో పాటు శరీరంలోని కీలక అవయవాలు తీవ్రంగా దెబ్బతినడంతో రెండు వారాలుగా చిత్రవధ అనుభవించిన బాధితురాలు మృత్యువుతో పోరాడుతూ కన్నుమూశారు.

త్వరలో 'వార్తావళి' తెలుగు దినపత్రిక యూ ట్యూబ్ చానల్ ప్రారంభమవుతుంది. ఎపిలో వివిధ జిల్లాల్లో, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావెలెను.
యూ ట్యూబ్ చానల్‌లో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను.
bulusu555@gmail.com
మెయిల్‌కి తమ బయోడాటా పంపించగలరు. 8500159006 నెంబరుకు సంప్రదించగలరు
YouTube

**పాఠకులకు విజ్ఞప్తి**
www.vaartavali.com వెబ్‌సైట్‌లో వార్తావళి దినపత్రిక ఇంటర్నెట్ పేపర్ వస్తుందని చెప్పడానికి వార్తావళి దినపత్రిక యాజమాన్యం తెలియపరుస్తున్నది. ఈ అవకాశాన్ని పాఠకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుతున్నాము.

## 16న కనకదుర్గ ఫ్లైఓవర్ ప్రారంభం



**విజయవాడ, వార్తావళి, అక్టోబర్ 3:** ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడిన విజయవాడలోని కనకదుర్గ ఫ్లైఓవర్ వంతెన ప్రారంభోత్సవం అక్టోబర్ 16న జరగనుంది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కలిసి రహదారిని ప్రారంభిస్తారని రహదారులు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు తెలిపారు. వర్చువల్ విధానంలో ఇరువురు నేతలూ పైవంతెనను ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. దీంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా మరికొన్ని ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, భూమి పూజ కార్యక్రమాల్లోనూ కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ పాల్గొంటారని ఆయన అన్నారు. పై వంతెనతో పాటు పూర్తయిన మరికొన్ని ప్రాజెక్టులను నితిన్ గడ్కరీ, సీఎం జగన్ జాతికి అంకితం చేస్తారని కృష్ణబాబు వెల్లడించారు.

## అటల్ టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ



**ఢిల్లీ:** హిమాచల్ ప్రదేశ్‌లోని రోహ్‌తంగ్‌లో రూ. 4000 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన భారీ టన్నెల్‌ను ప్రధాని మోడీ ప్రారంభించారు. వాజ్ పేయి ప్రధానిగా ఉన్నప్పుడు ఈ నిర్మాణానికి శంఖుస్థాపన జరిగింది. మనాలి-లేహ్ హైవేపై 9.02 కిలోమీటర్ల మేర నిర్మించిన ఈ టన్నెల్.. సముద్ర మట్టానికి 10 వేల అడుగుల ఎత్తులో ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద టన్నెల్‌గా రికార్డు సృష్టించిన ఈ టన్నెల్ ద్వారా మనాలి-లేహ్‌ల మధ్య 46 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. టన్నెల్‌లో ప్రతీ 150 మీటర్లకు ఒక టెలిఫోన్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా టన్నెల్‌లో 60 మీటర్ల దూరానికి అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచారు. ప్రతీ 500 మీటర్లకు ఒక అత్యవసర మార్గాన్ని ఏర్పాటుచేశారు. అదేవిధంగా ప్రతీ 250 మీటర్లకు ఒక సీసీ కెమెరాను ఏర్పాటుచేశారు.

## వడ్డీ మీద వడ్డీ మాఫీ



**న్యూఢిల్లీ:** ఆరు నెలల రుణ మారటోరియం కాలానికి వడ్డీని మాఫీ చేసే అంశంపై కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. రూ.2 కోట్ల వరకు ఉన్న రుణాలపై 'వడ్డీపై వడ్డీని' మాఫీ చేస్తామని ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. బ్యాంకులపై ప్రభావం చూపుతుందంటూ వడ్డీ మాఫీ చేయడానికి నిరాకరించిన కేంద్రం, తాజా నిర్ణయంతో పలు రుణ గ్రహీతలకు భారీ ఊరట కల్పించనుంది. దీనిపై తదుపరి వాదనలు సోమవారం జరగనున్నాయి. ఆరు నెలల మారటోరియం కాలం (మార్చి1- ఆగస్టు 31)లో వడ్డీని వదులుకునే భారాన్ని ప్రభుత్వం భరించడమే ఏకైక పరిష్కారం అని కేంద్రం సుప్రీంకోర్టుకు శుక్రవారం సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. దీంతో సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్‌ఎంఇ)లతో పాటు, వ్యక్తిగత, విద్య, గృహ, కన్స్యూమర్ డ్యూరబుల్స్, క్రెడిట్ కార్డ్ బకాయిలు, ఆటో మొదలైన చిన్నరుణగ్రహీతలకు ఈ మినహాయింపు భారీ ఉపశమనం లభించనుంది. తాత్కాలిక నిషేధాన్ని పొందారా అనే దానితో సంబంధం లేకుండా వడ్డీపై మాఫీ అమలు కానుంది. ఈ మేరకు, మాజీ కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రాజీవ్ మహర్షి కమిటీ ఇచ్చిన సూచనలను కేంద్రం ఆమోదించింది. దేశం ఎదుర్కొంటున్న సంక్షోభ స్థితిలో రుణగ్రహీతలకు సహాయం చేసేందుకు మారటోరియం కాలంలో వడ్డీపై వడ్డీని వదులుకోవడం వల్ల కలిగే భారాన్ని భరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వడ్డీని మాఫీ చేస్తే బ్యాంకులపై 6 లక్షల కోట్ల భారం పడుతుందని పేర్కొంది. కాగా కరోనా మహమ్మారి సంక్షోభం, లాక్‌డౌన్ కారణంగా అన్ని రుణాలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆరు నెలల తాత్కాలిక నిషేధాన్ని విధించింది. అయితే వడ్డీ మీదవడ్డీ వసూళ్లపై సుప్రీం దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు సీరియస్ గా స్పందించింది. ఆర్బీఐ వెనక దాక్కుంటారా, వ్యాపారమే ముఖ్యం కాదు, ప్రజలకు ఊరట కలిగించడం ప్రధానమే అంటూ సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసిన సంగతి తెలిసిందే.

## సంచలనంగా మారిన ఆడియో క్లిప్‌లు..



**లక్నో:** హత్రాస్ ఉదంతం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇందుకు సంబంధించి రెండు ఆడియో క్లిప్‌లు తెగ వైరలవుతున్నాయి. దీనిలో గుర్తు తెలియని ఓ వ్యక్తి బాధితురాలి కుటుంబంతో మాట్లాడుతున్నట్లు తెలుస్తుంది. ఈ టేప్‌లో సదరు వ్యక్తి ఒకరు బాధితురాలి బంధువుతో 'మీడియా ముందు పోలీసులకు, ప్రభుత్వానికి వ్యతిరేంగా మాట్లాడాలని' కోరడం వినవచ్చు. అంతేకాక ప్రియాంక, రాహుల్ గాంధీ వచ్చే వరకు ఆగి.. ఆ తర్వాత ప్రభుత్వ వ్యతిరేక ప్రకటన చేయాలని కోరినట్లు తెలుస్తోంది. అంతేకాక సదరు వ్యక్తి ప్రియాంక గాంధీ వచ్చే వరకు ఇంట్లో ఉండమని బాధితురాలి సోదరుడిని కోరడం వినవచ్చు. మరో ఆడియో క్లిప్‌లో సదరు వ్యక్తి 25 లక్షల రూపాయలు కాదు 50 లక్షల రూపాయల నష్ట పరిహారం డిమాండ్ చేయాలని సూచించినట్లు వినిపిస్తుంది. ప్రస్తుతం వైరలవుతోన్న ఈ రెండు ఆడియో క్లిప్‌లు హత్రాస్ ఉదంతంలోని రాజకీయ కోణాన్ని బహిర్గతం చేస్తున్నాయి. అయితే ఇవి ఎంతవరకు వాస్తవం అనేది నిర్ధారించాల్సి ఉంది. ఇక బాధితురాలి కుటంబాన్ని పరమార్శించడానికి రాహుల్ గాంధీ మరి కొందరితో కలిసి హత్రాస్ వెళ్లాలని భావించారు. కానీ పోలీసులు వారిని అడ్డుకోవడమే కాక రాహుల్, ప్రియాంకతో సహా 201 మంది మీద కేసు నమోదు చేశారు.

## ఆర్‌ఎన్‌ఏ లక్ష్యంగా కరోనా వైరస్ నాశనం

### కొత్త ఔషధాన్ని కనుగొన్న శాస్త్రవేత్తలు



**వాషింగ్టన్:** కొవిడ్-19 కారక కరోనా వైరస్‌లోని ఆర్‌ఎన్‌ఏలోని ఒక భాగాన్ని లక్ష్యంగా చేసుకొని ఆ సూక్ష్మజీవిని నాశనం చేసే కొత్త ఔషధాన్ని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. తద్వారా ఆ మహమ్మారి వ్యాప్తికి అడ్డుకట్ట వేయవచ్చని చెప్పారు. కరోనా వైరస్‌లోని ఆర్‌ఎన్‌ఏ జన్యుక్రమం ఒక ప్రత్యేక ఆకృతిలో ముడుచుకొని ఉంటుంది. ఆర్‌ఎన్‌ఏలో ఫ్రేమ్ షిఫ్టింగ్ ఎలిమెంట్ (ఎఫ్‌ఎస్‌ఈ) అనే భాగం ఉంది. అది జడపిన్ను ఆకృతిలో ఉంటుంది. వైరస్‌లోని జన్యువులు.. ప్రొటీన్లుగా మార్పిడి చెందడంలో ఇది సాయపడుతుంది. ఈ ప్రక్రియను అడ్డుకుంటే వైరస్‌ను నిర్వీర్యం చేయవచ్చని శాస్త్రవేత్తలు భావించారు. ఇందుకోసం.. ఎఫ్‌ఎస్‌ఈని అంటుకునే ఔషధం కోసం పరిశోధన చేశారు. వైరస్ జన్యుక్రమాన్ని నాశనం చేసే ఎంజైమ్‌ను సదరు ఔషధానికి జోడించవచ్చా అన్నది కూడా పరిశీలించారు. జన్యువులను ప్రొటీన్లుగా మార్చే ప్రక్రియను నెమ్మదింపచేసే సామర్థ్యం.. కాంపౌండ్-5 (సి5) అనే పదార్థానికి ఉందని గుర్తించారు. ఫలితంగా తనకు అవసరమైన ప్రొటీన్లను ఈ వైరస్ ఉత్పత్తి చేసుకోలేదని తేల్చారు. సి5 సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు 'రైబోటాక్' అనే పదార్థాన్ని జోడించారు. ఇది వైరస్‌లోని ఆర్‌ఎన్‌ఏను క్షీణింపచేయడానికి మానవ ఎంజైమ్‌ను ఉపయోగించుకుంటుంది. ఇది సి5 సామర్థ్యాన్ని పది రెట్లు పెంచుతున్నట్లు వెల్లడైంది.

విలేకరులు కావలెను
'వార్తావళి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
చిత్తూరు, తిరుపతి, నగరి, మదనపల్లి, శ్రీకాళహస్తి
నియోజకవర్గాల ఇన్‌చార్జులుగా పనిచేయుటకు కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
7032034001, 8500159006

# సంపాదకీయం



## పారదర్శకత

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కూ, బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్‌కూ రూపురేఖల్లోనే కాదు... అభిప్రాయాల్లోనూ పోలికలుంటాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ విషయంలోనూ తమ దృక్పథాలు ఒకటేనని ఇప్పుడు జాన్సన్ నిరూపించారు. యూరప్ యూనియన్(ఈయూ) నుంచి బ్రిటన్ విడిపో వాలా వద్దా అన్న అంశంపై నాలుగేళ్లనాడు జరిగిన రెఫరెండంను ప్రభావితం చేయడానికి రష్యా ప్రయత్నించిందన్న ఆరోపణలపై విచారణ జరిపిన పార్లమెంటరీ కమిటీ వెలువరించిన నివేదిక గమనిస్తే జాన్సన్ ప్రభుత్వ సహాయ నిరాకరణ కొట్టొచ్చినట్టు కనబడుతుంది. వాస్తవానికి ఈ నివేదిక తయారై తొమ్మిది నెలలు దాటింది.గత ఏడాది అక్టోబర్‌లో దాన్ని ప్రభుత్వానికి అందజేశారు. కానీ నివేదికను బయటపెట్టడానికి ప్రభుత్వం సిద్ధపడలేదు. ఇందులోని అంశాలు తెలిస్తే జనంలో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతాయని, డిసెంబర్‌లో జరిగే ఎన్నికల్లో జనం తమను తిరస్కరించే అవకాశం వున్నదని కన్సర్వేటివ్ పార్టీ భయపడింది. ఆ తర్వాత కూడా ప్రభుత్వం మొరాయిస్తూనే వుంది. కానీ ఈ విషయంలో న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలు కావడంతో గత్యంతరం లేక నివేదికను బయట పెట్టింది. అయితే ఇది రష్యా ప్రమేయం వుండొచ్చునని మాత్రమే తేల్చింది. లోతుగా దర్యాప్తు జరి పించి నేర నిర్ధారణ చేయాల్సింది మాత్రం జాన్సన్ ప్రభుత్వమే. ప్రపంచంలోని రెండు అగ్రరాజ్యాలు అమెరికా, బ్రిటన్‌లు శక్తిమంతమైనవి. ప్రపంచ రాజకీయాలను అవి దశాబ్దాలపాటు శాసించాయి. ఎన్నో దేశాల్లో వాటి మాటే చెల్లుబాటయింది. ఇప్పటికీ అవుతోంది. తాము చెప్పినట్టు వినడానికి సిద్ధపడని నేతల్ని అధికారం నుంచి కూలదోసిన చరిత్ర కూడా ఆ దేశాలకుంది. అలాంటి దేశాల అంతర్గత రాజకీయాల్లో రష్యా గుట్టు చప్పుడు కాకుండా జోక్యం చేసుకుని, తనకు అనుకూలంగా వుండే నేతల్ని అధికార పీఠాలపై కూర్చోబెట్టిందంటే వినడానికి ఎబ్బెట్టుగా వుంటుంది. కానీ ఇది వాస్తవమని నిరుడు అమెరికాలో రాబర్ట్ మ్యూలర్ నివేదిక చెప్పింది. ఇప్పుడు బ్రిటన్ పార్లమెంటరీ నివేదిక చెబుతోంది. ఇంతకూ రష్యా తన కార్య సాధన కోసం ఏం చేస్తుంది? కోట్లాదిమంది ఓటర్లను మాయా జాలంలో ముంచెత్తే మంత్రదండం ఏమైనా పుతిన్ దగ్గర వుందా? బయటి దేశాలవారెవరో చేసిన ప్రచారానికి అమెరికా, బ్రిటన్ ప్రజలు బోల్తా పడ్డారా? ఈ ప్రశ్నలకు ఎవరిదగ్గరా ఖచ్చితమైన జవాబుల్లేవు. కానీ నిరుడు ఏప్రిల్‌లో అమెరికాలో వెల్లడైన రాబర్ట్ మ్యూలర్ నివేదిక 2016 అధ్యక్ష ఎన్నికల్లో రష్యా ప్రమేయం వున్నదని నిర్ధారించింది.ఇందులో నేరుగా ట్రంప్ బాధ్యత ఎంత అన్న అంశంపై ఆ నివేదిక ఏం చెప్పిందో ఇంతవరకూ తెలియదు. ఏ నివేదికనైనా ఎంతవరకూ బయటపెట్టాలో నిర్ణయించే అధికారం అధ్యక్షుడిగా ట్రంప్‌కు వుంటుంది. ఆయన ఆ అధికారాన్ని వినియోగించుకున్నారు. నివేదిక తనకు క్లీన్ చిట్ ఇచ్చిందని ట్రంప్ చేసుకున్న ప్రచారాన్ని మాత్రం స్వయానా మ్యూలరే ఖండించారు. రష్యా తీరుపై గత అయిదారేళ్లుగా కథలు కథలుగా మీడియాలో వెల్లడవుతూనే వున్నాయి. గత అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచే అవకాశం దండిగా వున్న డెమొక్రాటిక్ అభ్యర్థి హిల్లరీ క్లింటన్‌ను దెబ్బతీయడానికి సామాజిక మాధ్యమాల నిండా ఆమెకు వ్యతిరేకంగా భారీయెత్తున అబద్ధాలు ప్రచారమయ్యాయి. అవి ఏ స్థాయిలో వున్నాయంటే వాటిని ఖండించడానికి హిల్లరీ టీమ్‌కు బోలెడంత సమయం పట్టింది. వాటికి జవాబిచ్చేలోగా మరిన్ని ప్రచారంలోకొచ్చేవి. బ్రిటన్‌లోనూ స్కాట్లాండ్ రెఫరెండం సమయంలో, బ్రెగ్జిట్ ఓటింగ్ సమయంలో మార్ఫింగ్ ఫొటోలనూ, తప్పుడు కథనాలనూ విస్తృతంగా ప్రచారం చేశారు. అమెరికాలో ట్రంప్ వ్యాపార సంస్థల ఎగ్జిక్యూటివ్‌లు, ఇతరులు రష్యా ప్రచారానికి అండదండగా నిలిచారు.వీరు కేంబ్రిడ్జి ఎనలిటికా ఆసరా తీసుకోవడంతోపాటు ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వగైరా సామాజిక మాధ్యమాల్లో దొంగ పేర్లతో అకౌంట్లు తెరిచి నకిలీ సమాచారాన్ని, తప్పుడు వార్తల్ని వ్యాప్తిలోకి తెచ్చారని మ్యూలర్ నివేదిక తేల్చింది. తమ దర్యాప్తును అడుగడుగునా అడ్డుకోవడానికి ట్రంప్ చేసిన ప్రయత్నాలనూ ప్రస్తావించింది. ఇప్పుడు బ్రిటన్ పార్లమెంటరీ నివేదిక చూసినా ఇలాంటి అంశాల ప్రస్తావనే వుంది. బ్రిటన్‌లో న్యాయవాదులు, అకౌంటెంట్లు, ఎస్టేట్ ఏజెంట్లు తెలిసో తెలియకో రష్యా ప్రచారంలో వాహకులుగా మారారని, హౌస్ ఆఫ్ లార్డ్స్‌లోని కొందరు ఎంపీలు సైతం రష్యాలో తమ కున్న వ్యాపార ప్రయోజనాలు నెరవేర్చుకోవడానికి ఇందులో తలదూర్చారని ఆ నివేదిక అంటోంది. బ్రిటన్‌లో కామన్స్ సభ సభ్యులతో పోలిస్తే హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యులకు అదనపు హక్కులుంటాయి. ఈ పారదర్శకత లేమినే రష్యా ఉపయోగించుకుంటున్నదని పార్లమెంటరీ కమిటీ వ్యాఖ్యానించడం గమనార్హం.

# అక్టోబర్ 4 తమ్మారెడ్డి గోపాలకృష్ణమూర్తి జననం

**1920 : ప్రముఖ హేతువాది మరియు వామపక్షవాది తమ్మారెడ్డి గోపాలకృష్ణమూర్తి జననం (మ.2013).**
**1947 : ప్రఖ్యాత జర్మన్ భౌతిక శాస్త్రవేత్త, క్వాంటం భౌతిక శాస్త్రానికి ఆద్యుడు అయిన మాక్స్ ప్లాంక్ మరణం (జ.1858).**
**1957: ప్రపంచపు మొట్టమొదటి కృత్రిమ ఉపగ్రహం స్పుత్నిక్-1 ని సోవియట్ రష్యా ప్రయోగించింది.**
**1977 : కన్నడ మరియు తెలుగు సినిమా నటి సంఘవి జననం.**
**2004: మాజీ ఒరిస్సా ముఖ్యమంత్రి నీలమణి రౌత్రాయ్ కటక్ లో మరణించాడు (జ.1920).**

1864 లో కలకత్తా లో వచ్చిన పెను తుపానులో 60,000 మందికి పైగా కృష్ణా జిల్లా ముదినేపల్లి మండలం చినపాలపర్రులో తమ్మారెడ్డి వెంకటాద్రి, సౌభాగ్యమ్మ దంపతులకు1920 అక్టోబరు నాలుగో తేదీన జన్మించాడు. 'గోరా' ప్రభావానికి లోనయ్యాడు. మాలపల్లిలో సహ పంక్తి భోజనాలు చేసిన అభ్యుదయవాది. కమ్యూనిస్ట్ పార్టీలో సభ్యుడిగా చేరి 'స్వతంత్ర భారత్' అనే పత్రిక వ్రాతప్రతిని చుట్టుపక్కల గ్రామాల్లో సర్క్యులేట్ చేశారు. సూరపనేని శేషగిరిరావుతో కలసి ట్యుటోరియల్ ప్రారంభించాడు. సినిమాలవైపు ఆకర్షితుడయ్యాడు. 1945లో కృష్ణవేణిని వితంతు వివాహం చేసుకున్నారు. 1950 నవంబరులో మద్రాసుకు మకాం మార్చిన కృష్ణమూర్తి మొదట్లో ట్యూషన్లు చెప్పుకుంటూ కొంత కాలం గడిపారు. కొడవటిగంటి కుటుంబరావు పేరు పెట్టిన 'పీపుల్స్ ఆర్ట్ ప్రొడక్షన్' సంస్థలో తాతినేని ప్రకాశరావు దర్శకత్వంలో తొలిసినిమా పల్లెటూరు తీసాడు. సారథి సంస్థలో చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా, జనరల్ మేనేజర్‌గా ఎన్నో చిత్రాల నిర్మాణానికి కృషి చేశాడు. సారథి నా విశ్వవిద్యాలయం అంటాడు. తెలుగు, తమిళం లలో సుప్రసిద్ధ నటీనటులతో పదమూడు చిత్రాలు తీశాడు. హైదరాబాద్‌లో 'సారథి స్టూడియో' ఏర్పాటుకు కృషి చేశాడు.



ఆయనే దానికి తొలి జనరల్ మేనేజరు. 'ఏరువాక సాగారో' పాటకు నర్తించిన వహీదా రెహమాన్‌ను తీసుకొచ్చింది కృష్ణమూర్తే. 1962 లో తానే సొంతంగా సినిమాలు తీయాలనే ఉద్దేశంతో రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్ ప్రారంభించాడు. ఆయనకు రవీంద్ర కవి అంటే ప్రాణం. ఆయన సంస్థలన్నీ రవీంద్రతోనే మొదలయ్యాయి. లక్షాధికారి, జమీందారు, బంగారుగాజులు, ధర్మదాత, సిసింద్రీ చిట్టిబాబు, దత్తపుత్రుడు, డాక్టర్ బాబు, అమ్మా నాన్న, లవ్ మ్యారేజ్... ఇలా ఎన్నో చిత్రాలు. జూబ్లీ హిల్స్‌లో ఫిల్మ్‌నగర్ వ్యవస్థాపకుడు. జంట నగరాల్లో ఇరవైమూడు కాలనీలను ఒక గొడుగు క్రిందకు తెచ్చి, ఫెడరేషన్ ఏర్పాటు చేశాడు. తెలుగు భాషా చైతన్య సమితికి గౌరవాధ్యక్షుడు. తెలుగు భాషాభ్యుదయ సమాఖ్యకు సలహాదారు. ప్రజానాట్యమండలి పోషకులు. నంది అవార్డు ల కమిటీలో సభ్యుడు, ఛైర్మన్ అయ్యాడు. చిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ సభ్యుడు. వృద్ధాప్యంలో ఎవరికీ భారం కాకూడదనే అభిప్రాయంతో కన్నుమూసే వరకు వృద్ధాశ్రమంలో కాలం గడిపారు. చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ సభ్యుడు. ఆ సంస్థ నడిపే వృద్ధాశ్రమంలోనూ సేవ చేస్తున్నాడు. 'సినిమా ఒక మజిలీ... సమసమాజం నా అంతిమ లక్ష్యం' అంటారు. ఇతడు2007 లో "రఘుపతి వెంకయ్య అవార్డు"ను పొందినాడు. ప్రముఖ దర్శకుడు, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఈయన కుమారుడు వారి నాన్న పేరు తమ్మారెడ్డి వెంకటాద్రి, అమ్మ పేరు సౌభాగ్యమ్మ. వారికి ముగ్గురు సోదరులు. ఇద్దరు సోదరీమణులు. సోదరుల పేర్లు సత్యనారాయణ, రఘురామయ్య, వెంకటేశ్వరరావు, ఇద్దరు సోదరీమణులలో ఒకరిని పొట్లూరి హనుమంతరావుకు మరొకరిని పొట్లూరి వెంకట సుబ్బయ్యకు యిచ్చి వివాహం చేశారు. 1946లో నిర్బంధ విధానం వచ్చింది. అప్పుడు రెండు సంవత్సరాలు వానపాముల గ్రామంలో వారి కుటుంబాన్ని ఉంచి వారు రహస్య జీవితానికి వెళ్ళారు. సెప్టెంబరు 16, 2013 న తుదిశ్వాస విడిచారు.

# జగన్మాత స్వరూపిణి భూమి!



వేద మహర్షులు భూమిని ఒక దివ్యశక్తిగా దర్శించారు. 'భూ మాత' అనడం వేద సంస్కృతి నుంచి వచ్చిన భావనే. భూమిని ఒక గ్రహంగానో, జడ పదార్థంగానో గాక మనల్ని పోషిస్తూ మన ఉనికికి ఆధారభూతమైన, చైతన్య వంతమైన ఒక మాతృస్వరూపంగా ఆరాధించాలి. 'ఉపసర్ప మాతరం భూమిం' అన్నది ఋగ్వేదం. 'నమో మాత్రే పృథివ్యః' అన్నది యజుర్వేదం. అంటే, తల్లి భూమికి నమస్కారం. 'వందేమాతరం' అనే భావానికి మూలం వేదాల్లో కనిపిస్తుంది. ఆ ఋషి మంత్రమే ఒక ఉద్యమమై మన దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టిందన్నా అతిశయోక్తికాదు. నాట్యం చేసే ముందు నర్తకులు 'పాదఘాతం క్షమస్వమే' అంటూ భూమికి నమస్కరిస్తారు. భూమి పైకి కనిపిస్తుంది. కానీ, దానిలోని శక్తి మనకు కనిపించదు. ఆ శక్తియే అమ్మవారు. అది ఋషి ప్రోక్తం. అంటే, ఋషి సమాధినుండి వినబడిన భగ వత్ వాక్యం. అందుకే, వేదమంత్రాలు పరమ సత్యాలు. 'అశ్వక్రాంతే, రథక్రాంతే, విష్ణుక్రాంతే వసుంధర' అన్నాడు ఋషి భూమివైపు చూసి. అమ్మవారి రూపాల్లో ఇదొక రూపం. 'దేవీ భాగవతం' భూమాతను జగన్మాత అంశ స్వరూపంగా పేర్కొన్నది. భూమి పేర్లలో 'వసుంధర' ఒకటి. శ్రీ వరాహ కల్పంలో బ్రహ్మతో స్తుతింపబడిన శ్రీ వరాహ మూర్తి హిరణ్యాక్షుని చంపి, నీటినుంచి భూమిని పైకెత్తాడు. కొలను నీటిపై కమలం వలె భూమిని నిలిపాడు. సృష్టి సమయంలో నీటిపై జన్మించిన భూమి ప్రళయకాలంలో నీటిలో మునుగుతుంది. అటువంటి ఈ భూమి దుర్గాలు, సముద్రాలు, కొండలు, వనాలు, దీవులతో అలరారుతుంటుంది. అందుకే, భూమి నిత్యాధిష్టాన దేవి. మనకు సకల ఐశ్వర్యాలను ప్రసాదించే దేవత వసుమతి. మనం ఇల్లు కట్టుకోవాలంటే కలప, తిండి తినటానికి పంట, వాహనాలు నడుపుకోవడానికి ఇనుము, బొగ్గు, పెట్రోలు.. ఇలా ఎన్నో, ఎన్నెన్నో ఆ తల్లి తన గర్భం నుంచి మనకు ఇస్తుంది. కలిగి ఉండటం వేరు. అనుభవించడం వేరు. కానీ, భూమాత కలిగింది, ఇవ్వగలిగింది కూడా. 'విశ్వంభర' అంటే మన కళ్ళకు కనిపించని ఎన్నింటినో ధరించింది అని అర్థం. 'గోత్రా' అంటే పర్వతాలను మోసేది. 'క్షితి' అంటే ఓర్పు కల్గింది. 'అవని' అంటే విష్ణువు అంశ రాజులోకి ప్రవేశించి ధర్మం నిలబడేట్టు చేసేది. 'అచల' అంటే, విష్ణశక్తితో కదలకుండా ఉండేది. ఇది నిజంగా కదిలితే ఐశ్వర్యాలన్నీ పోతాయి. భూమిలో ఓషధీ తత్త్వం ఉంది. భూమికి బరువు అన్నది ఉండదు. 'నేను ఇది మోయలేను' అని అనదు. పాపాన్ని మాత్రం మోయలేదు. పాపమంటే వేద విరుద్ధమైన జీవనమే. ఆ పాపం పెరుగుతుంటే భూమాత గోమాతగా రూపొంది ఆక్రోషిస్తుంది. ఆ తల్లి ఎదపై కాలు పెట్టకుండా, నడవకుండా ఏ ప్రాణీ బతకలేదు. ఇల్లు కట్టుకోవాలన్నా ఆమె గుండెమీద గునపంతో పెకిలించాలి. మనకు తిండి కావాలన్నా నాగేటి చాలుతో ఒళ్లు కదిలించాలి. అయినా, ఆ తల్లి మనకు అన్నం పెట్టి పోషిస్తుంది. అందుకే, 'అమ్మా! మాకు వేరే గతి లేదు. మమ్మల్ని క్షమించు' అని ధ్యానిస్తూ భూమిపై కాలు మోపాలి. ఆ తల్లికి మరో పేరు 'జ్యా'. అంటే, కోట్లాది కోట్ల కళేబరాలను, మలినాలను తనలో కలుపుకొని కూడా ఏ దుర్వాసన లేకుండా, కలుషితం లేకుండా, శక్తిగా ఉండి, మళ్లీ మళ్లీ జన్మలనిస్తుంది. ఇవన్నీ తలుచుకుంటే మనకు ఆ తల్లిపై అపారమైన భక్తి కలుగుతుంది. అందుకే, అనవసరంగా ఆ తల్లిని బాధించకూడదు. ఆ జగన్మాత స్వరూపానికి నమస్కరించనిదే కాళ్లు కింద పెట్టరాదు. ఇదే భారతీయ దృక్పథం. సనాతన ఋషి దర్శనం.

# దశరథుని ఉత్తరక్రియలు


(నిన్నటి తరువాయి)



చేతులు జోడించి, వారికి నమస్కరించాడు. ధరించిన ఆభరణాలను తీసి వేశాడు. దూరంగా విసిరేశాడు. దుస్తులను చింపుకున్నాడు. వెళ్ళి గోడకి తల బాదుకుంటుంటే అతన్ని అడ్డుకున్నారంతా. రాజమందిరం అంతా గగ్గోలైంది.కైక మందిరంలోంచి గగ్గోలు వినవస్తోంటే భరతుడు వచ్చాడని గ్రహించింది కౌసల్య. అతన్ని చూసేందుకు బయల్దేరింది. తన మందిరం దాటి, కైకమందిరంకేసి అడుగులు వేస్తూ తడబడిందామె. పడిపోబోయింది. నిలదొక్కుకుంది. తట్టుకోలేని దుఃఖం, ఉపవాసం... ఈ రెంటితో నడవలేకపోతోంది. ఈసారి నిలదొక్కుకోలేక పడిపోయింది. రాచవీధిలో పెద్దమ్మ పడిపోయిందని తెలియగానే భరత శత్రుఘ్నులిద్దరూ పరుగుదీశారు. కౌసల్యను సమీపించారు."పెద్దమ్మా పెద్దమ్మా" అంటూ అన్నదమ్ములిద్దరూ ఆమెను దగ్గరగా తీసుకున్నారు. భరతుణ్ణి చిరచిర చూసింది కౌసల్య. అతని చేతుల్లోంచి తప్పుకుంది."అనుకున్నది తల్లీకొడుకులిద్దరూ సాధించారు కదా! ఏలుకోండి, ఈ మొత్తం సామ్రాజ్యాన్ని మీరు ఇద్దరే ఏలుకోండి. యుద్ధాలు లేవు, ప్రతాపాలూ, పరితాపాలూ లేవు, చిన్నమాటను అడ్డు పెట్టుకుని, మహారాజ్యాన్నే సొంతం చేసుకున్నారు. చేసుకోండి" అన్నది కౌసల్య."పెద్దమ్మా" అని దగ్గరగా రాబోయాడు భరతుడు. వారించింది కౌసల్య."నా బిడ్డ ఏ అన్యాయం చేశాడని అడవులకు పంపిందయ్యా నీ తల్లి? నారచీరెలు కట్టి మరీ పంపిందే, ఏ పాపం చేశాడని? రాముణ్ణే పంపగా లేనిది, నన్ను పంపలేదా చెప్పు? పంపించేయండి, నన్నూ ఇక్కణ్ణుంచి వెంటనే పంపించేసేయండి. వెళ్ళిపోతాను." అన్నది కౌసల్య."ఊరుకో పెద్దమ్మా" ఓదార్చ జూశాడు శత్రుఘ్నుడు. "నాయనా భరతా! నాకో చిన్న సాయం చేయవయ్యా! నీ తండ్రి నిత్యాగ్నిహోత్రాలు నా దగ్గరే ఉన్నాయి. ఆ కారణంగా నీ తండ్రి శవంతో పాటు నన్నూ, సుమిత్రనూ రాముడు ఉన్న చిత్రకూటానికి పంపించేయి. అక్కడే మహారాజు దహనక్రియలు చేసి, మేమూ అక్కడే ఉండిపోతాం." అన్నది కౌసల్య. కన్నీరుపెట్టుకుని చూస్తున్నాడంతే! భరతుని నోటి వెంట మాట లేదు."నీ తల్లి దొంగిలించిన ఈ రాజ్యాన్ని నువ్వే ఏలుకో! అన్యాయంగా ఆర్జించిన ఈ రాజ్యాన్ని నెత్తిన పెట్టుకుని మీ ఇద్దరూ ఊరేగండి" అంది కౌసల్య. రాదారిలోని ఇసుకను దోసిళ్ళగా తీసి, విసిరేసింది. ఆ దృశ్యాన్ని చూసి తట్టుకోలేకపోయాడు భరతుడు. "పెద్దమ్మా" అంటూ కౌసల్య పాదాల మీద పడి మూర్ఛపోయాడు.కాస్సేపటికి సేదదీరాడతను. ఏడుస్తున్న కౌసల్యను చూశాడు. చేతులు జోడించి, ఆమెకు నమస్కరించాడు."పెద్దమ్మా! నిజం చెబుతున్నాను, నాకిందులో ఏ పాపమూ తెలీదు. అమ్మ చేసిందానికి నువ్వు నన్ను నిందించడం న్యాయమా చెప్పు? నీకు తెలియదా, అన్న రాముడంటే నాకెంత ఇష్టమో? నేనక్కడ, మా తాత దగ్గర ఉన్నాను పెద్దమ్మా, చాలా దూరంలో ఉన్నాను, నాకే పాపమూ తెలీదు. కావాలంటే ఏ ప్రమాణం చెయ్యమంటే ఆ ప్రమాణం చేస్తాను." అన్నాడు భరతుడు. చేశాడిలా. 'పెద్దమ్మా! నేనే గనక అన్న రాముణ్ణి అరణ్యవాసానికి పంపించిన పాపిని అయితే:ఫచదివిన శాస్త్రవిజ్ఞానాన్ని పోగొట్టుకున్న వాణ్ణవుతాను. దుర్మార్గులకు సేవకుణ్ణి అవుతాను.ఫసూర్యచంద్రుల కాంతితో, సింహపరాక్రమంతో వర్థిల్లే నా అన్న రామచంద్రుడు రత్న సింహాసనాన్ని ఎక్కి, రాజ్యపాలన చేసే ఆ శుభక్షణాల్ని చూడలేని వాణ్ణి అవుతాను. అంధుణ్ణి అవుతాను.ఫసంతానం లేనివాణ్ణి అవుతాను. అల్పాయుష్కుణ్ణై మరణిస్తాను.ఫచేతిలో కపాలం పట్టుకుని, చిరిగిన బట్టలు ధరించి, బిచ్చం ఎత్తుకుంటాను. కాదంటే పేదనౌతాను. జ్వరపీడితుణ్ణవుతాను. కష్టాల పాలవుతాను.ఫచేతులు జోడించి నమస్కరించి, దీనుణ్ణంటూ యాచిస్తే, తల తిప్పుకున్నవాణ్ణవుతాను.ఫనేను చేసిన పుణ్యం ఏదయినా ఉంటే, అదిప్పుడే నన్ను విడిచిపెడుతుంది. తల్లిని తన్నినవాణ్ణవుతాను.ఫపిసినిగొట్టునవుతాను. కఠినంగా మాట్లాడిన వాణ్ణవుతాను.ఫవ్యభిచారినవుతాను. జూదరినవుతాను. బ్రాహ్మణుణ్ణి హింసించే వాణ్ణవుతాను. వారి డబ్బు దొంగిలించినవాణ్ణవుతాను.ఫతాగేనీటిలో ఉమ్మినవాణ్ణవుతాను. మలమూత్రాలు విసర్జించిన వాణ్ణవుతాను. తల్లిదండ్రులకు, అన్నదమ్ములకు, అక్కచెల్లెళ్ళకు విషం పెట్టినవాణ్ణవుతాను." అంటూ ఇంకా చాలా ప్రమాణాలు చేశాడు భరతుడు. వాటిని తట్టుకోలేకపోయింది కౌసల్య."నాన్నా! వద్దమ్మా! అన్ని ప్రమాణాలొద్దు, నాకు నీ సంగతి తెలియదా చెప్పు? కాకపోతే కడుపులో కార్చిచ్చు రగులుతోంటే భరించలేక నిన్ను ఎన్నెన్నో మాటలన్నాను. క్షమించయ్యా, నన్ను క్షమించు." అన్నది. భరతుణ్ణి దగ్గరగా తీసుకున్నది. "మీ అన్నదమ్ములు నలుగురికీ ఒకరంటే ఒకరికి ప్రేమ లేదని కాదయ్యా! జరిగిందాన్ని తలచుకుని ఇది ఎందుకు జరిగింది? ఎలా జరిగింది? అన్నది అంతు చిక్కక ఆవేశపడ్డాను. ఇందులో నీ తప్పు లేదులే! లేదని స్పష్టంగా తెలుస్తోంది. తప్పంతా నాదే! నాదేనయ్యా." అంది కౌసల్య. భరతుణ్ణి మరింత దగ్గరగా తీసుకుంది.చీకటి పడింది. రాత్రి అయింది. రాత్రి అయినా ఎవరూ అంతఃపుర మందిరాల్లోకి ప్రవేశించలేదు. రాచవీధిలోనే రాదారి పక్కగానే అనాథల్లా నిద్రించా రంతా. తెల్లారింది.భరత శత్రుఘ్నులను సమీపించాడు వసిష్ఠుడు. చెప్పాడిలా."ఇలా ఎంతకాలం దుఃఖిస్తారు? దుఃఖించి ప్రయోజనం లేదు. ధైర్యం తెచ్చుకోండి, లేవండి, తండ్రి ఉత్తరక్రియలకు సిద్ధం కండి."తలలు వంచుకుని లేచి నిల్చున్నారిద్దరూ. ధైర్యం చిక్కబట్టుకుని మహర్షిసహా నడిచారు. నూనె కాగులో ఉన్న తండ్రి శవాన్ని చూశారు. దుఃఖాన్ని తట్టుకోలేకపోయారు. ఒకరిని పట్టుకుని ఒకరు గట్టిగా ఏడ్చారిద్దరూ.

(మిగతా రేపటి సంచికలో)

# పాదంలో నొప్పి పోయేదెలా?




నా వయసు 19 సంవత్సరాలు. ఒక వారం నుంచి నా ఎడమ పాదం, చీలమండలో నొప్పితో బాధపడుతున్నా. ఎడమ మడమ మీద ఒత్తిడి పెట్టినప్పుడు నడవడానికి ఇబ్బందిగా ఉంది. ఉదయం మేల్కొన్న వెంటనే పాదాలను నేల మీద ఉంచినప్పుడు నొప్పి తీవ్రంగా ఉంటున్నది. అప్పుడప్పుడు కత్తిపోటులాగా ఉంటున్నది. లాక్‌డౌన్ సమయంలో శారీరక శ్రమ లేకపోవడం వల్ల బరువు పెరిగి, ఈ సమస్య వస్తున్నదంటున్నారు ఇంట్లో వాళ్లు. ఇది తీవ్రమైన సమస్యా? ఆయుర్వేదంలో దీనికి పరిష్కారం ఏమైనా ఉందా? – కీర్తన, హైదరాబాద్ మీ సమస్యను ఆయుర్వేదంలో వాటకంటకము అంటారు. హై హీల్ లేదా హార్డ్ సోల్ ఉన్న చెప్పులు వాడటం, నడుస్తున్నప్పుడు కాలు మడతపడటం, ఫ్లాట్ ఫూట్ లాంటివి ఇందుకు కారణాలు.. బరువు పెరగడం కూడా దోహదం చేయొచ్చు. మడమ వంపు దగ్గర ఒత్తిడి వల్ల ఈ నొప్పి రావచ్చు. దీన్ని ప్లాంటార్ ఫస్సిటిస్ అంటారు. వైద్యనిపుణుల సూచనల మేరకు కిందివాటిని పాటించవచ్చు. నొప్పి రాగానే వాపు ఉన్నప్పటికీ ఐస్‌ప్యాక్ పెట్టుకోవచ్చు. వాపు ఉన్నప్పుడు పాదాలను వేడినీటిలో ఉంచడం మంచిది కాదు. నొప్పి ఉన్న చోట వాపు తగ్గివుంటే స్ఫటిక లేదా రక్తచందనం లేదా ఆమ్రహరిద్ర/అమియహల్దీతో వెచ్చని పేస్టులాగా చేసి ఆయిట్మెంట్ లాగా పెట్టుకోవచ్చు. మూడు రోజులకు మించి నొప్పి ఉంటే ప్రతిరోజూ 15-20 నిమిషాల పాటు పాదాలను గోరువెచ్చని నీటిలో పెట్టాలి. రోజూ కాళ్లు, పాదాలకు నూనె రాయడం మంచిదని ఆయుర్వేదం చెప్తున్నది. ఇది వాత దోషాన్ని హరిస్తుంది. తైల అభ్యంగనం మేలు చేస్తుంది. వైద్యుల సలహా మేరకు పాదాలకు వ్యాయామం చేయాలి. గాయపడిన పాదాన్ని ఒక చేతి సహాయంతో పట్టుకుని... కాలి వేళ్లను పైకి మెల్లగా స్ట్రెచ్ చేయాలి. వాటిని పట్టుకుని లాగితే మడమ దగ్గర టెన్షన్ పుడుతుంది. ఇలా 10 సెకన్ల పాటు పట్టుకుని ఉండాలి. రెండు మూడు సార్లు ఇలా చేయాలి. అరికాలి కండరాలను వదులు చేయడానికి ఇది సాయపడుతుంది.

# తమలపాకుతో చేసిన కిళ్లీ నములుతున్నారా?



తమలపాకులకు ఉన్న ప్రత్యేకత మరే ఆకుకు ఉండదు. దేవుడికి సైతం తమలపాకులనే సమర్పిస్తారు. తమలపాకులను ఇతరులకు అందిస్తే శుభం జరుగుతుందని భారతీయుల నమ్మకం. ఇలా పండుగలకే కాకుండా తమలపాకులను కిళ్లీలుగా కూడా వేసుకుంటూ ఉంటారు. దీనికి అలవాటు పడిన వారు రోజుకు రెండు, మూడు నమలందే ఉండలేరు. తాంబూలంతో ఆరోగ్యమే కాని ఎలాంటి చెడు దరిచేరదు. తమలపాకు వల్ల కలిగే మరికొన్ని ప్రయోజనాలేంటో తెలుసుకోండి. తమలపాకును తాంబూలం అని కూడా అంటారు. ఇందులో క్యాల్షియం, ఫైబర్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ, సిలు పుష్కలంగా ఉంటాయి.తమలపాకులు నమలడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అంతేకాదు జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది.తలనొప్పితో బాధపడేవారు తమలపాకులను నూరి రసాన్ని తీయాలి. ఈ రసాన్ని ముక్కులో వేస్తే తక్షణమే ఉపశమనం లభిస్తుంది.ఈ రోజుల్లో అధిక బరువుతో బాధపడేవారు చాలామందే ఉన్నారు. వారు రెండు నెలలపాటు ప్రతిరోజూ ఒక తమలపాకు, 10 గ్రా. మిరియాలు కలిపి తినాలి. తర్వాత వెంటనే చన్నీళ్లు తాగితే సరిపోతుంది.తమలపాకులో నూనె ఉంటుంది. ఇది ఫంగస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తుంది.తమలపాకు నమిలేవారిలో వృద్ధాప్య చాయలు తక్కువగా కనిపిస్తాయి. ఇది యాంటాక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రేర్‌గా కనిపించే బోధకాలు మనిషిని నాశనం చేస్తుంది. ఈ వ్యాధి నుంచి ఉపశమనం పొందాలంటే.. రోజూ 7 తమలపాకులను ఉప్పుతో కలిపి ముద్ద చేసుకోవాలి. దీన్ని నీటితో తీసుకుంటే మేలు చేస్తుంది. తమలపాకులు ఆరోగ్యానికే కాదు అందానికి కూడా పనిచేస్తుంది. వీటిని ముద్దగా నూరి తలకు పట్టించాలి. గంట తర్వాత తలస్నానం చేస్తే చుండ్రు రమ్మన్నా కూడా రాదు.




చిన్న మొక్కలపుడు చిన్నవూతము నీయ!
పెద్దచెట్టులైన పిదప మనకు
ఊతమిచ్చి మనను దాతలా కాపాడు
చెట్టు మనకు నెంతొ జట్టు
గుండె!




– మల్లాది సోమేశ్వర శర్మ,
9603995769

ఈ అనంత విశ్వంలో మనం మనిషిగా పుట్టడమే ఒక మహాద్భుతం. మిగిలిన జీవరాశి కంటే తెలివిగా బ్రతుకుతుండడం మనం చేసుకున్న అదృష్టం. ఈ జీవన పయనంలో ముడుపడుతున్న ఈ బంధాలు మనకు వరాలు. మనకు ఎదురవుతున్న అడ్డంకులన్నీ విలువైన పాఠాలు. కాబట్టి కష్టం గురించి చింతించక, ఆనందంగా గడపటమే మనముందున్న తక్షణ కర్తవ్యం..



– నగేష్‌వర్మ,
విశాఖపట్నం



# విజయనగరం- శ్రీకాకుళం- కాకినాడ



## డీపీఆర్‌సీ కో-ఆర్డినేటర్‌కి నగదు పురస్కారం



**విజయనగరం, వార్తావళి, అక్టోబర్ 3 :** మనం మన పరిశుభ్రత -1 కార్యక్రమం అమలులో చురుకైన పాత్ర పోషించి.. ఉత్తమ సేవలందించిన లిజిల్లా పంచాయతీ వనరుల కేంద్రలి (డీ పీ ఆర్ సీ) జిల్లా కో - ఆర్డినేటర్ డి. సత్యనారాయణ నగదు పురస్కారానికి ఎంపికయ్యారు. పంచాయతీ రాజ్ శాఖ - స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సంయుక్తంగా రూ.10 వేల నగదును, ప్రశంసా పత్రాన్ని అందజేయనున్నాయి. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత అయిన సత్యనారాయణను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ గిరిజా శంకర్, శ్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సంపత్ కుమార్ అభినందించారు.

## అనురాధ బేగంకి అభినందనలు



**సాలూరు, వార్తావళి, అక్టోబర్ 3 :** 41వ డివిజన్ కార్పొరేషన్‌లో శ్రీమతి అనురాధ బేగం గారికి విజయనగరం పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ మహిళా ప్రధానకార్యదర్శి గా ఎంపిక కాబడిన శుభ సందర్భంగా డివిజన్ తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు వారికి ఘనంగా అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు మస్తాన్ వలీ (మనోహర్) , బంటుపల్లి రమేష్ , బ్యాండ్ వీధి రాజు ,రషీద్ గారు, దాసరి హరిబాబు, కో - ఆప్షన్ సభ్యులు సుబూర్ గారు మరియు చెల్లూరి కృష్ణారావు , బ్యాండ్ వీధి వెంకట్ ,జెండా శ్రీను , జట్టి శ్రీను , నారాయణ రావు , గౌరీ,మహేష్ పాల్గొన్నారు.

## 4న ఎంఆర్ కాలేజ్ ఎదుట రౌండ్ టేబుల్ సమావేశం



**విజయనగరం, వార్తావళి, అక్టోబర్ 3 :** ఎం ఆర్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎస్ ఎఫ్ ఐ, పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్యాచరణ సిద్ధమైంది అని మీడియా సమావేశంలో పి పి ఎస్ ఎస్ కార్యదర్శి రెడ్డి శంకర్రావు గారు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటేష్ గారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ రేపు ఎం ఆర్ కాలేజ్ ఎదుట రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి అందులో విద్యార్థులు, యువజనలు, ఎం ఆర్ కాలేజ్ పూర్వ విద్యార్థులు, పూర్వ అధ్యాపకులు , ప్రస్తుత అధ్యాపకులు, ఉపాధ్యాయ సంఘాలు, కార్మిక సంఘాలతో ఒక సాధన కమిటీ నిర్మించి ఆ కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్ పోరాటాలు నిర్వహిస్తాం అని ప్రకటన చేశారు. ఈ పోరాటంలో పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గోవాలని మీడియా ద్వారా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లో వీ చిన్నబాబు, కే సతీష్ ,ఎం హర్ష , హరీష్ పాల్గొన్నారు.

## ఘనంగా లోక్‌సత్తాపార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం



**జియ్యమ్మవలస, వార్తావళి, అక్టోబర్ 3 :** దేశంలో చెడు రాజకీయాలుకి విరుగుడు మంచి రాజకీయాలు రావాలనే ఉద్దేశంతోనే డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ లోక్సత్తాపార్టీ ని ప్రజల ముందుకు తీసుకువచ్చారని, లోక్సత్తాపార్టీ పెట్టి పద్నాలుగు సంవత్సరాలు పూర్తి కావడం ఎంతో ఆనందంగా ఉందని లోక్సత్తాపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు, పార్టీ పద్నాలుగోవ వార్షికోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కార్యాలయం లో జెండా వందనం చేసిన అనంతరం భీశెట్టి మాట్లాడుతూ 14 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సవాళ్ళను తట్టుకొని ప్రజలకోసం అలుపెరుగని పోరాటాలు లోక్సత్తాపార్టీ నాయకులు కార్యకర్తలు చేస్తున్నారని లోక్సత్తాపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ దేశంలో అనేక కీలక మార్పులు తీసికు వచ్చారని లోక్సత్తాపార్టీ కి అధికారం అజండా కానే కాదని నిరంతరం వాస్తవాలు చెపుతూనే ప్రజల పక్షాన ఉంటామని భీశెట్టి అన్నారు, ఈ సమావేశంలో పార్టీ నాయకులు నాగభూషణం, చిన్నారావు, రాజారావు, శిమ్మ శ్రీను, రమేష్, సంతోష్, సత్తిబాబు, పి.ఎల్.ఎన్.రాజు, కాళ్ళ శ్రీను, కోరాడ రవితేజ ,సత్యనారాయణ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇ-రిక్వెస్టుల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం

**విజయనగరం, వార్తావళి, అక్టోబర్ 3 :** సచివాలయాల ద్వారా ప్రజలకు సకాలంలో సేవలను అందించడంలో ఇతర జిల్లాలకు విజయనగరం జిల్లా ఆదర్శంగా నిలిచింది. ఇ-రిక్వెస్టులన్నీ నిర్ణీత గడువు కంటే ముందుగానే పరిష్కరిస్తూ, రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. అలాగే గడువు దాటిన తరువాత పరిష్కరించిన వినతుల విషయంలో కూడా, అతితక్కువ సంఖ్యతో ఇతరజిల్లాకంటే ముందంజలో ఉంది. గ్రామ, వార్డు సచివాలయాలే ఇప్పుడు ప్రభుత్వవ సేవలకు కేంద్ర బిందువులు. ప్రస్తుతం సుమారు 500కు పైగా ప్రభుత్వ సేవలు సచివాలయాల ద్వారా అందుతున్నాయి. ప్రజలు ప్రతీ ప్రభుత్వ సేవ పొందేందుకూ నిర్ణీత కాలవ్యవధిని నిర్ణయించింది ప్రభుత్వం. దానికి తగ్గట్టుగా నిర్ణీత గడువులోగా , ఆయా సేవలను అందించేందుకు జిల్లా యంత్రాంగం తీవ్రంగా కృషి చేస్తోంది. ఇప్పటివరకూ జిల్లా వ్యాప్తంగా 4లక్షల, 82వేల, 947 ఇ-రిక్వెస్టులు రాగా, వాటిలో 3లక్షలా, 99వేల 599 వినతులను నిర్ణీత కాలవ్యవధిలోపలే పరిష్కరించడం జరిగింది. ఈ విషయంలో రాష్ట్రంలో మన జిల్లా గత కొంతకాలంగా నెంబరు 1గా కొనసాగుతోంది. కొన్ని రకాల సేవలను వివిధ కారణాల రీత్యా నిర్ణీత గడువులోగా అందించ డం సిబ్బందికి సాధ్యపడటం లేదు. అయినప్పటికీ ఇ లాంటి సుమారు 61,173 వినతులను గడువు దాటిన ప్పటికీ, పరిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు మస్తాన్ వలీ (మనోహర్), బంటుపల్లి రమేష్ , బ్యాండ్ వీధి రాజు ,రషీద్ గారు, దాసరి హరిబాబు, కో - ఆప్షన్ సభ్యులు సుబూర్ గారు మరియు చెల్లూరి కృష్ణారావు, బ్యాండ్ వీధి వెంకట్ ,జెండా శ్రీను, జట్టి శ్రీను, నారాయణరావు, గౌరీ,మహేష్ పాల్గొన్నారు.

## అక్టోబర్ 5 రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలి

**శ్రీకాకుళం, వార్తావళి, అక్టోబర్ 3 :** అక్టోబర్ 5న రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.గోవిందరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు కోరారు. శ్రీకాకుళంలో సిఐటియు కార్యాలయంలో జరిగిన సిఐటియు కమిటీ సమావేశంలో మాట్లాడుతూ కరోనా కారణంగా బ్లడ్ బ్యాంక్ లలో రక్తనిల్వలు లేకపోవడంతో ప్రాణాపాయ స్థితిలో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అక్టోబర్ విప్లవం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో అక్టోబర్ 5నుంచి 7వరకు రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శ్రీకాకుళంలో ఇందిరానగర్ కాలనీలో గల సీఐటీయూ కార్యాలయంలో అక్టోబర్ 5న రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. రక్తదాన శిబిరాన్ని గౌరవ జిల్లా కలెక్టర్ జె.నివాస్ గారు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్.నర్సింగరావు గారు పాల్గొంటారని తెలిపారు. రక్తదానం చేయడం ప్రాణదానం చేయడంతో సమానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయుకులు టి.తిరుపతిరావు, అల్లు.సత్యం, సి.హెచ్.అమ్మన్నాయుడు ఎన్.వి.రమణ, శాంక్రగ్ పిస్టన్స్, రింగ్స్ వర్కర్స్ యూనియన్ ప్లాంట్-3 ప్రధాన కార్యదర్శి ఎమ్.శ్యామ్, శ్యాంపిస్టన్స్ ప్లాంట్-2 వర్కర్స్ యూనియన్ నాయుకులు బి.శ్యాంసుందరరావు, రాజ్యలక్ష్మి పోల్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్.ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.



నేడు 34వ.వార్డ్ కొబ్బరితోట దళితవాడలో ఉన్న దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహము పై ఉన్న షెల్టర్ కూలిపోయినందున(వై.యస్.ఆర్.సి.పి)డివిజన్ అధ్యక్షులు.శ్రీమతి.తోట.పద్మావతి గారి నేతృత్వంలో తిరిగి షెల్టర్ ను తమ సొంత నిధులతో వేయించడం జరిగినది ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు,మహిళలుస్థానిక ప్రజలు,తదితరులు పాల్గొనడం జరిగింది.

**- అర్జా రాజేష్, వార్తావళి ఫోటోగ్రాఫర్, విశాఖ దక్షిణం**



తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు గా నియమితులైన పల్లా శ్రీనివాసరావు ను గౌరవంగా కలిసి పుష్పగుచ్ఛం తో అభినందనలు తెలియచేస్తున్న 55వ వార్డు తెలుగుదేశం నాయకురాలు ఈతలపాక సుజాత మరియు కార్యకర్తలు జి.వీరుబాబు, రామకృష్ణ, అప్పారావు, కోటేశ్వరావు, లక్ష్మి.

**- అర్జా రాజేష్, వార్తావళి ఫోటోగ్రాఫర్, విశాఖ దక్షిణం**

## విద్యుత్ పథకానికి అధిక ప్రాధాన్యత



**నర్సీపట్నం, వార్తావళి, అక్టోబర్ 3 :** రైతులకు పగటిపూట 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు వారికి మెరుగైన సేవలు అందించడానికి తగు చర్యలు చేపట్టే ప్రక్రియను వేగవంతం చేయాలని నర్సీపట్నం సబ్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వైయస్సార్ ఉచిత విద్యుత్ పథకంనకు సంబంధించి డివిజన్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలులో భాగంగా ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నదన్నారు. డివిజన్, మండల, మరియూ గ్రామ స్థాయి కమిటీలు వారికి కేటాయించిన పనులను పక్కాగా అమలు చేయాలన్నారు. గ్రామ స్థాయిలో వీఆర్వో, లైన్ మాన్, వ్యవసాయ శాఖ ఫీల్డ్ ఆఫీసర్ లతో కూడిన బృందం రైతుల వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా, విద్యుత్ మీటర్‌ల ఏర్పాటు, రైతు ఖాతాలో నగదు బదిలీ తదితర అంశాలపై అవగాహన కలిగించి, వారిలో ఉన్న అపోహలను తొలగించాలని అన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి సురేష్ బాబు, వ్యవసాయ శాఖ అభివృద్ధి అధికారి మోహన్ రావు, విద్యుత్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు హాజరయ్యారు.

## జగనన్న తోడు చిరు వ్యాపారులకు వరం

### జిల్లా కలెక్టర్ డా.ఎం. హరి జవహర్‌లాల్



**విజయనగరం, వార్తావళి, అక్టోబర్ 3 :** చిరు వ్యాపారులకు, సాంప్రదాయ వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న తోడు పథకం ఎంతో లాభదాయకమని జిల్లా కలెక్టర్ డా.ఎం. హరి జవహర్ లాల్ పేర్కొన్నారు. వ్యాపారాలకు అవసరమైన సామగ్రిని కొనుగోలు చేసుకో డానికి వడ్డీ లేకుండా రూ. 10 వేల బ్యాంకు రుణం అందించడం జరుగుతుందన్నారు. నెలసరి వాయిదాలను క్రమం తప్పకుండ కట్టే లబ్ది దారులకు ప్రభుత్వం వడ్డీ మొతాన్ని వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. రుణాన్ని ఒక సం.లో తిరిగి చెల్లించిన వారికీ మరల 10 వేల రూపాయలను ఋణం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ (ఆసరా) జే. వెంకట రావు, డి.ఆర్.డి.ఎ పి.డి సుబ్బారావు, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ వెంకటేశ్వర రావు, మెప్మా పి.డి సుగుణాకర రావు, మున్సిపల్ కమీషనర్‌లు, లీడ్ జిల్లా మేనేజర్, పలు బ్యాంకు అధికారులు హాజరైనారు.


**BEFORE THE HON'BLE ARBITRAL TRIBUNAL,**
**SRI.K. NAGESWARA RAO, SOLE ARBITRATOR**
**(Retd.Dist & Sessions Judge)**
**VISAKHAPATNAM.**

A.A No. 310/2019

Between:
M/s Shriram City Union Finance Limited,
NARSIPATNAM Branch, Visakhapatnam. ......... Claimant
And
Vanthala Ananda Rao & 1 ..... Respondent
To
R1) Vanthala Ananda Rao, S/o Narayana (Late), Aged about 36 Years, D.No:1-179, Puturu (U), Seekai(P), Pedabayalu (M), Visakhapatnam Dist.
R2) Vechangi Prasada Rao, S/o Bodanna, Hindu Aged about 38 Years, Gadepalli (U), Seekari (P), Pedabayalu (M), Visakhapatnam Dist.

NOTICE

Please take notice that the above named Claimant Company has filed a claim statement No.A.A 310/2019 before the Sole Arbitrator Sri K. Nageswara Rao, DISTRICT & SESSIONS JUDGE RTD) at VISAKHAPATNAM for recovery of Rs. 83,871/- against the respondent under the loan transaction bearing loan Agreement No. NRSPI-PL1710290007. The above matter stands posted to Dt.20.10.2020 for your appearance. You are therefore hereby requested to appear before the Honorable Sole Arbitrator on 20.10.2020 at 10.30 A.M.at the below mentioned address, with your statement, if any, and supporting documents, either in person or by an Advocate on the said date, otherwise the matter will be heard and determined in your absence according to Law.

Sri. K. Nageswara Rao
(Sole Arbitrator)
Retd.District & Sessions Judge
D.No.27-6-8,
Near Srikanthi Theatre, Spring Road,
Visakhapatnam-530001

ADAPA VENKATESWARA RAO
ADVOCATE

**BEFORE THE HON'BLE ARBITRAL TRIBUNAL,**
**SRI.K. NAGESWARA RAO, SOLE ARBITRATOR**
**(Retd.Dist & Sessions Judge)**
**VISAKHAPATNAM.**

A.A No. 311/2019

Between:
M/s Shriram City Union Finance Limited,
NARSIPATNAM Branch, Visakhapatnam. ......... Claimant
And
Eedala Satish & 1 ..... Respondent
To
R1) Eedala Satish, S/o. Thimothi, Hindu Aged about 36 Years, D.No:1-1, Main Street, Rajupalakalu, Barikadorapakalu, Chintapalli (M), Visakhapatnam Dist.
R2) Nethala Narayana Rao, S/o. Appa Rao, Hindu Aged about 30 Years D.No:1-39, Kommika (U), Koyyuru (M), Visakhapatnam Dist.

NOTICE

Please take notice that the above named Claimant Company has filed a claim statement No.A.A 311/2019 before the Sole Arbitrator Sri K. Nageswara Rao, DISTRICT & SESSIONS JUDGE RTD) at VISAKHAPATNAM for recovery of Rs. 1,75,529/- against the respondent under the loan transaction bearing loan Agreement No. NRSPI-PL1710300006. The above matter stands posted to Dt.20.10.2020 for your appearance. You are therefore hereby requested to appear before the Honorable Sole Arbitrator on 20.10.2020 at 10.30 A.M.at the below mentioned address, with your statement, if any, and supporting documents, either in person or by an Advocate on the said date, otherwise the matter will be heard and determined in your absence according to Law.

Sri. K. Nageswara Rao
(Sole Arbitrator)
Retd.District & Sessions Judge
D.No.27-6-8,
Near Srikanthi Theatre, Spring Road,
Visakhapatnam-530001

ADAPA VENKATESWARA RAO
ADVOCATE

**BEFORE THE HON'BLE ARBITRAL TRIBUNAL,**
**SRI.K. NAGESWARA RAO, SOLE ARBITRATOR**
**(Retd.Dist & Sessions Judge)**
**VISAKHAPATNAM.**

A.A No. 329/2019

Between:
M/s Shriram City Union Finance Limited,
NAD Branch, Visakhapatnam. ......... Claimant
And
Atikamsetty Srinivasa Rao & 2 ..... Respondent
To
R1) Atikamsetty Srinivasa Rao, S/o. Suriappa Rao, Hindu, Aged 38 Years D.No:4-103/2, Sai Sampath Nagar, Laxmipuram, Visakhapatnam.

NOTICE

Please take notice that the above named Claimant Company has filed a claim statement No.A.A 329/2019 before the Sole Arbitrator Sri K. Nageswara Rao, DISTRICT & SESSIONS JUDGE RTD) at VISAKHAPATNAM for recovery of Rs. 489299/- against the respondent under the loan transaction bearing loan Agreement No. VIZA2TF1801270001. The above matter stands posted to Dt.20.10.2020 for your appearance. You are therefore hereby requested to appear before the Honorable Sole Arbitrator on 20.10.2020 at 10.30 A.M.at the below mentioned address, with your statement, if any, and supporting documents, either in person or by an Advocate on the said date, otherwise the matter will be heard and determined in your absence according to Law.

Sri. K. Nageswara Rao
(Sole Arbitrator)
Retd.District & Sessions Judge
D.No.27-6-8,
Near Srikanthi Theatre, Spring Road,
Visakhapatnam-530001

ADAPA VENKATESWARA RAO
ADVOCATE

**BEFORE THE HON'BLE ARBITRAL TRIBUNAL,**
**SRI.K. NAGESWARA RAO, SOLE ARBITRATOR**
**(Retd.Dist & Sessions Judge)**
**VISAKHAPATNAM.**

A.A No. 308/2019

Between:
M/s Shriram City Union Finance Limited,
NARSIPATNAM Branch, Visakhapatnam. ......... Claimant
And
Vanthala Nandu & 2 ..... Respondent
To
R3) Vanthala Komulu, S/o. Ramanna, Hindu Aged about 54 Years Tikkili bedda (u), Dumbriguda (M), Visakhapatnam.

NOTICE

Please take notice that the above named Claimant Company has filed a claim statement No.A.A 308/2019 before the Sole Arbitrator Sri K. Nageswara Rao, DISTRICT & SESSIONS JUDGE RTD) at VISAKHAPATNAM for recovery of Rs. 3,22,959/- against the respondent under the loan transaction bearing loan Agreement No. NRSPI-PL1805190001. The above matter stands posted to Dt.20.10.2020 for your appearance. You are therefore hereby requested to appear before the Honorable Sole Arbitrator on 20.10.2020 at 10.30 A.M.at the below mentioned address, with your statement, if any, and supporting documents, either in person or by an Advocate on the said date, otherwise the matter will be heard and determined in your absence according to Law.

Sri. K. Nageswara Rao
(Sole Arbitrator)
Retd.District & Sessions Judge
D.No.27-6-8,
Near Srikanthi Theatre, Spring Road,
Visakhapatnam-530001

ADAPA VENKATESWARA RAO
ADVOCATE

**BEFORE THE HON'BLE ARBITRAL TRIBUNAL,**
**SRI.K. NAGESWARA RAO, SOLE ARBITRATOR**
**(Retd.Dist & Sessions Judge)**
**VISAKHAPATNAM.**

A.A No. 341/2019

Between:
M/s Shriram City Union Finance Limited,
NARSIPATNAM Branch, Visakhapatnam. ......... Claimant
And
Gabulangi Raju & 2 ..... Respondent
To
R2) Matyarasa Manmadha Raju, S/o. Appala Raju, Hindu Aged 35 Years Killam Kota (U&P), G. Madugula (M), Visakhapatnam.
R3) Tamikiyya Ananda Rao, S/o. Ramanna, Hindu Aged 29 Years Pedagunda (P), Munchingiputtu, Visakhapatnam Dist.

NOTICE

Please take notice that the above named Claimant Company has filed a claim statement No.A.A 341/2019 before the Sole Arbitrator Sri K. Nageswara Rao, DISTRICT & SESSIONS JUDGE RTD) at VISAKHAPATNAM for recovery of Rs. 515536/- against the respondent under the loan transaction bearing loan Agreement No. NRSPITF1711290018. The above matter stands posted to Dt.20.10.2020 for your appearance. You are therefore hereby requested to appear before the Honorable Sole Arbitrator on 20.10.2020 at 10.30 A.M.at the below mentioned address, with your statement, if any, and supporting documents, either in person or by an Advocate on the said date, otherwise the matter will be heard and determined in your absence according to Law.

Sri. K. Nageswara Rao
(Sole Arbitrator)
Retd.District & Sessions Judge
D.No.27-6-8,
Near Srikanthi Theatre, Spring Road,
Visakhapatnam-530001

ADAPA VENKATESWARA RAO
ADVOCATE

**BEFORE THE HON'BLE ARBITRAL TRIBUNAL,**
**SRI.K. NAGESWARA RAO, SOLE ARBITRATOR**
**(Retd.Dist & Sessions Judge)**
**VISAKHAPATNAM.**

A.A No. 305/2019

Between:
M/s Shriram City Union Finance Limited,
NARSIPATNAM Branch, Visakhapatnam. ......... Claimant
And
Korra RamaKrishna & 1 ..... Respondent
To
R1) Korra Rama Krishna, S/o. Appanna, Hindu Aged about 32 years Dabbaguruvu, Bakuru (P), Hukumpeta, Visakhapatnam.

NOTICE

Please take notice that the above named Claimant Company has filed a claim statement No.A.A 305/2019 before the Sole Arbitrator Sri K. Nageswara Rao, DISTRICT & SESSIONS JUDGE RTD) at VISAKHAPATNAM for recovery of Rs. 119983/- against the respondent under the loan transaction bearing loan Agreement No. NRSPI-PL1712230007. The above matter stands posted to Dt.20.10.2020 for your appearance. You are therefore hereby requested to appear before the Honorable Sole Arbitrator on 20.10.2020 at 10.30 A.M.at the below mentioned address, with your statement, if any, and supporting documents, either in person or by an Advocate on the said date, otherwise the matter will be heard and determined in your absence according to Law.

Sri. K. Nageswara Rao
(Sole Arbitrator)
Retd.District & Sessions Judge
D.No.27-6-8,
Near Srikanthi Theatre, Spring Road,
Visakhapatnam-530001

ADAPA VENKATESWARA RAO
ADVOCATE

(మొదటి పేజి తరువాయి)

(మొదటి పేజి తరువాయి)

**గవర్నర్ సంతాపం..**

డాక్టర్ ఈసీ గంగిరెడ్డి మృతి పట్ల గవర్నర్ బిశ్వభూషణ్ సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శనివారం గంగిరెడ్డి మరణించిన గంగిరెడ్డి వైఎస్సార్ జిల్లాలో ప్రఖ్యాత శిశు వైద్యునిగానే కాక, ప్రజా వైద్యునిగా ప్రసిద్ధి చెందారని ప్రస్తుతించారు. గంగి రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకుంటున్నానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు, ఆయన భార్య వైఎస్ భారతి, కుటుంబ సభ్యులకు గవర్నర్ హృదయ పూర్వక సంతాపం తెలిపారు.

**ప్రజాసేవకు చిరునామా..**

ప్రజాసేవకు డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ఒక చిరునామా అని.. ఆయన మరణం బాధాకరమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. పేదలకు విశేషంగా వైద్యసేవలు అందించారని, ఎన్నో కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారన్నారు. పులివెందుల ప్రాంతం అభివృద్ధిలో ఈసీ గంగిరెడ్డికి సుస్థిర స్థానం ఉందని ట్వీట్ చేశారు. డాక్టర్ ఈసీ గంగిరెడ్డికి ఆయన ఘన నివాళులు అర్పించారు.

## సచివాలయ సేవలకు చప్పట్లతో సలాం



**అనకాపల్లి, వార్తావళి, అక్టోబర్ 3 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్ర ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.. కోట్నివీధి రామాలయం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి కోరుకొండ ఆధ్వర్యంలో వివక్షకు, అవినీతికి తావులేకుండా నేరుగా ఇంటివద్దకే వచ్చి మనకు మంచి చేస్తోన్న గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లను ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రజలను సహకారంతో శుక్రవారం రాత్రి 7గంటలకు ఇంటిబయటకు వచ్చి చప్పట్లతో వారిని అభినందిద్దాం ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు అప్పికొండ రవిశంకర్. పినిశెట్టి చిన్న. మజ్జి ధనంజయ్. డొక్రా మహిళలు ఆర్ పి లు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సర్ హ్యాట్సాప్



**అనకాపల్లి, వార్తావళి, అక్టోబర్ 3 :** సచివాలయ ఉద్యోగుల సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తాంఖ్యూ సియమ్ సార్ అభినందన సభస్థానిక అనకాపల్లి పట్టణ వెల్లులవీది సీతారామ కళ్యాణ మండపంలో గాంధీ జయంతి రోజున, గాంధీ కళలు కన్న గ్రామ స్వరాజ్యం స్తాపనే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాలు నేటికి పూర్తి అయిన సందర్భంగా సచివాలయ ఉద్యోగులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అధిదులుగా వైఎస్ఆర్ సీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీ రామరాజు గారు, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ యల్.బాస్కర్ గారు, యువజన అధ్యక్షులు జాజుల రమేష్,పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ళ నాగేశ్వరరావు, జీవీయంసీ సూపర్నెంట్ అప్పల రాజు, టీపీఆర్ఓ రమేష్ పాల్గొనటం జరిగింది. ముందుగా అధిదులు గాంధీ మహాత్మునికి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం సచివాలయ ఉద్యోగులు అందరినీ సాలువాలతో సత్కరించి, మెమోంటోలు ఇవ్వడం జరిగింది.

## కూరగాయల మార్కెట్‌కు పరిశుభ్రతకు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డ్



**అనకాపల్లి, వార్తావళి, అక్టోబర్ 3 :** గాంధీ కూరగాయల మార్కెట్ కు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు 2020 2021 సంవత్సరం కు పట్టణంలోని గాంధీ హెూల్ సేల్ కూరగాయల మార్కెట్ కు పరిశుభ్రత కు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు లభించింది ఈ అవార్డును విశాఖలో గాంధీ జయంతి సందర్భంగా వర్తక సంఘం కార్యదర్శి భద్రం కు జీవీఎంసీ అధికారులు అందజేశారు ఈ అవార్డు రావడం ఎంతో ఆనందదాయకంగా ఉందని దీనికి ముఖ్యంగా సహకరించిన అనకాపల్లి జోనల్ కమిషనర్ శ్రీరామ్ మూర్తి గారు, శానిటేషన్ పర్యవేక్షకులు పల్లా శ్రీనివాసరావు గారు, ముఖ్యంగా పారిశుద్ధ్య సిబ్బంది కృషి సహకారం వల్లనే ఈ అవార్డు లభించింది వారికి కృతజ్ఞతలు తెలిపారు జీవీఎంసీ పారిశుధ్య సిబ్బంది సహకారంతో భవిష్యత్తులో ఇంకా పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తామని భద్రం తెలిపారు ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారి ఇ నారాయణ మూర్తి గారు కూడా పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డి దంపతులకు శారదా పీఠాధిపతుల ఆశీస్సులు



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, అక్టోబర్ 3:** రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి దంపతులు విశాఖ శ్రీ శారదాపీఠంలో పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్రలను కలిసారు. శనివారం ఉదయం చినముషిడివాడ లోని విశాఖ శారదా పీఠానికి వెళ్ళారు. స్వామీజీల ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం పీఠం ప్రాంగణంలోని శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చాతుర్మాస్య దీక్ష ముగించుకుని విశాఖకు తిరిగి వచ్చిన తర్వాత పీఠాధిపతుల ఆశీస్సులు అందుకోవడానికి ఎంపీ విజయసాయిరెడ్డి దంపతులు ప్రత్యేకంగా పీఠానికి వచ్చారు. విజయసాయిరెడ్డి వెంట మంత్రి అవంతి శ్రీనివాస్, ఎమ్మెల్యే అదీప్ రాజు, వైఎస్సార్సీపీ నేత వంశీకృష్ణ తదితరులు ఉన్నారు

## సచివాలయాల వారికోత్సవ సంబరాలు



**నర్సీపట్నం, వార్తావళి, అక్టోబర్ 3 :** గొలుగొండ మండలం సీహెచ్ నాగపురం గ్రామంలో గ్రామ సచివాలయం వారికోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఇందులో అవినీతి లేకుండా ప్రతి పథకం ప్రజలకు చేరవేస్తూన్నా, సచివాలయం ఉద్యోగులను ప్రోత్స హించాలని వైఎస్సార్సీపీ నాయకులు యలమంచిలి రఘురామ్ తెలిపారు. వారిని సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోని గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ట్రంప్‌కు కరోనా

**వాషిగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కరోనా రావడంతో నెటిజన్లు ఆయన వ్యతిరేకులు పండుగ చేసుకుంటున్నారు. చైనా సోషల్ మీడియా ప్లాట్ఫాం అయిన వీబో యాప్లో ట్రంప్ కరోనా పాజిటివ్ వార్త కోసమే ఎక్కువ మంది సెర్చ్ చేస్తున్నారు. ట్రంప్ను ఎగతాళి చేస్తూ కామెంట్లు చేస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలను ప్రచురించింది. మరోవైపు ట్రంప్ దంపతులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు భారత ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. ఏది ఏమైనా అధికారంలో ఉన్నప్పుడు ఆచితూచి వ్యవహరించడమో.. కొంత లౌక్యంతో మాట్లాడడమో చేస్తేనే కదా ప్రజల నుంచి మద్దతు వచ్చేది. ఇప్పుడు కరోనా బారిన పడ్డామని ప్రకటించుకున్నా ట్రంప్ను అయ్యో పాపం అనే వారు కన్నా .. సెటైర్లు వేసే వారే ఎక్కవయ్యారనేది అర్థమవుతోంది. ట్రంప్ దంపతులకు కరోనా సోకిన విషయాన్ని చైనా అధికారిక మీడియా కూడా ప్రముఖంగా ప్రసారం చేసిందట. ఇక భారత్ చైనాపై తరచూ అక్కసు వెళ్లగక్కే చైనా వార్తా పత్రిక 'గ్లోబల్ టైమ్స్' మరో అడుగు ముందుకేసి విమర్శలు చేసింది. కరోనా వైరస్ పరిస్థితిని తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేసినందుకు ట్రంప్ దంపతులు తగిన మూల్యం చెల్లించుకున్నారు అని ఆ పత్రిక సంపాదకుడు హూ షీజిన్ ట్వీట్ చేశాడు. అధ్యక్ష ఎన్నికల్లోనూ ఆయనకు ప్రతికూల ఫలితమే వస్తుందని అక్కసు వెళ్లగక్కారు.

## 5లోగా అధ్యాపక పోస్టుల పునరుద్ధరణ ప్రిన్సిపాల్ డా. కె.శ్రీరాములు

**శ్రీకాకుళం, వార్తావళి, అక్టోబర్ 3:** జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల పోస్టుల పునరుద్ధరణకు ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5.00గం.ల్లోగా దరఖాస్తులు చేసుకోవాలని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.శ్రీరాములు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసారు. గత విద్యా సంవత్సరంలో మార్చి నెలాఖరు వరకు పనిచేసిన వారు మాత్రమే అర్హులుగా గుర్తించడం జరుగుతుందని చెప్పారు. అధ్యాపక పోస్టుల పునరుద్ధరణ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 7వ తేదీన కలెక్టర్ వారి కార్యాలయంలో నిర్వహించు కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్‌లో బెల్లం అమ్మకాలు కొనసాగించాలి : సిపిఐ

**అనకాపల్లి, వార్తావళి, అక్టోబర్ 3 :** గత వారం రోజులుగా అనకాపల్లి బెల్లం మార్కెట్‌లో బెల్లం అమ్మకాలు జరగకపోవ డంతో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని కార్మి కులకు వర్తకులకు మధ్య ఉన్న వివాదాన్ని వెంటనే పరిష్కరించి మార్కెట్లో అమ్మకాలు యధావిధిగా కొనసాగించేలా చూడాలని సిపిఐ నేత భద్రం ప్రభుత్వం విజ్ఞప్తి చేశారు ఇప్పటికే తయారైన బెల్లం రంగు మరియు నాణ్యత కోల్పోతే రైతు లకు మంచి ధర లభించదని దానివల్ల తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని దీన్ని ప్రభుత్వ అర్థం చేసుకొని మార్కెట్ ను యధాతథంగా కొనసాగించాలని ప్రతిష్టలకు పోకుండా సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని భద్రం కోరారు.

## ఆత్మ నిర్బర్ భారత్ జయప్రదం

**ఎలమంచిలి, వార్తావళి, అక్టోబర్ 3 :** భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ పిలుపు మేరకు మహాత్మాగాంధీ 151 రోజు పుట్టినరోజు సందర్భంగా మరియు ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ గారు ప్రవేశ పెట్టిన ఆత్మ నిర్బర్ భారత్ రాంబిల్లి మండలం వాడ నరసాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు అందరూ కలిసి జయప్రదం చేశారు ఈ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు గురించి ప్రజలకు ఏ విధముగా అదేవిధంగా నరేంద్ర మోడీ కార్యక్రమం గురించి దేశ చరిత్రలోనే కాక ప్రపంచ చరిత్రలో కూడా ఎంతో దోహద పడతాయని ఆశిస్తున్నాము అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమాలు ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన అనేక పథకాలు గ్రామ మండల జిల్లా స్థాయికి తెలియజేసినట్లు నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కిసాన్మోర్చా అధ్యక్షులు ధర్మాల గోవింద్ రెడ్డి మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు సూరాడ నూకరాజు ధర్మ తేజ కాశీ రమణ మహేష్ గగన్ కుమార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## యూనివర్సిటీల గుర్తింపు రద్దు

**తిరుపతి, వార్తావళి, అక్టోబర్ 3 :** ఏపీలోని విశాఖపట్నం గీతం కాలేజీ తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం కేఎల్ యూనివర్సిటీ అనంతపురంలోని శ్రీ సత్య సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ యూనివర్సిటీల గుర్తింపు రద్దు చేసినట్లు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి ఇకపై సదరు కాలేజీలు తమ పేరు చివర యూనివర్సిటీ అని రాసుకోకూడదు అని ఆదేశించింది. దేశవ్యాప్తంగాడీమ్డ్ యూనివర్సిటీలలో అవకత వకలు జరుగుతున్నాయని దేశ అత్యున్నత న్యాయస్థానం సు ప్రీంకోర్టు దృష్టికి రావడంతో వాట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో యుజిసి ఈ నిర్ణయం తీసు కుందని వార్తలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి ఈ ఆదేశాలు ఏపీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి అయితే ఈ వస్తున్న వార్తలు నిజమా కాదా అనే విషయం ఆయా యూనివర్సిటీలు నిర్ధారించవలసి ఉంటుంది అప్పటివరకు సస్పెన్స్ తప్పదు.

## అణు క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన భారత్



అణ్వస్త్రాలను మోసుకెళ్లగలిగిన శౌర్య క్షిపణిని భారత్ విజయవంతంగా పరీక్షించింది. ఒడిశా తీరం నుంచి ప్రయోగించిన ఈ క్షిపణి గురి తప్పకుండా లక్ష్యాన్ని ఛేదించింది. శౌర్య క్షిపణి పరిధి 800 కిలోమీటర్లు. ఇది భూ తలం నుంచి భూ తలం పైకి ప్రయోగించే వీలున్న క్షిపణి. ఇటీవల కాలంలో శౌర్యను మరింత అభివృద్ధి చేశారు. సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందుపరచిన అప్డేటెడ్ వెర్షన్‌నే ఇవాళ పరీక్షించి చూసారు. ప్రస్తుతం పాత వెర్షన్ శౌర్య భద్రతా బలగాల వద్ద ఉంది. అయితే కొత్తది ఎంతో తేలికైనది. ఇది ప్రయోగించడానికి ఎంతో సులువైనదని రక్షణరంగ వర్గాలు తెలిపాయి. శౌర్య క్షిపణి ప్రత్యేకత ఏమిటంటే లక్ష్యానికి దగ్గరయ్యే సమయంలో హైపర్ సోనిక్ వేగాన్ని అందుకుంటుంది. తద్వారా దీన్ని నిలువరించడం ఏ వ్యవస్థకు సాధ్యం కాదు. అణ్వస్త్రం సామర్థ్యం ఉన్న శౌర్య క్షిపణిని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో) అభివృద్ధి చేసింది.

## సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి

**రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు**



**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, అక్టోబర్ 3:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గంలోని జివిఎంసి పరిధి జోన్-1లో రూ. 181.16 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంఖుస్థాపన చేశారు. కళానగర్ లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళానగర్ లో తాగునీరు సరిగా రావడం లేదని పలువురు మహిళలు మంత్రి దృష్టికి తీసుకురాగా తాగునీటికి సమస్య లేకుండా చూడాలని జివియంసి అధికారులను ఆదేశించారు. కరోనా నేపథ్యంలో అందరూ సామాజిక దూరం పాటించి మాస్కులు తప్పనిసరిగా వినియోగించాలని కోరారు. అంతకు ముందు ఆయన జివియంసి పరిధి 7వ వార్డు కళానగర్ లోని బి.టి.రోడ్డుకు రూ.9 లక్షలు, సచివాలయం వెనుక సి.సి.రోడ్డు, కాలువ పనులకు రూ.19.20 లక్షలు, సి.సి. కాలువ నుండి మల్లయ్యపాలెం ముత్యాలమ్మ టెంపుల్ వరకు బి.టి. రోడ్డుకు 15 లక్షల రూపాయల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. 6వ వార్డులోని ప్రశాంతి నగర్ నుండి కొమ్మాది వరకు వంద అడుగుల రోడ్డు కల్వర్టు వరకు 199.16 లక్షల రూపాయల పనులకు, 5వ వార్డులోని డ్రైవర్స్ కాలని, సాయిరాం కాలనీలలో సి.సి.రోడ్డు, కాలువ నిర్మాణంనకు, సాయిరాం కాలనీ మొదటి దశ లోని బి.టి. రోడ్డు తోపాటు సి.సి. కాలువ నిర్మాణంనకు 19.40 లక్షల రూపాయలు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ రాము, తహసీల్దార్ నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## వృద్దులకు అన్నసమారాధన




**ఎన్ఏడీ, వార్తావళి, అక్టోబర్ 3:** విశాఖ పశ్చిమ నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 90 వార్డ్ టీడీపీ అధ్యక్షుడు నమ్మి వెంకట కృష్ణమూర్తి యాదవ్ (నమ్మి శ్రీను )ఆధ్వర్యంలో శనివారం పలు ప్రాంతాల్లో అన్న సమారాధన చేపట్టారు .ఈ మేరకు ఆయన జన్మదినం పురస్కరించుకుని పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ముఖ్యంగా వృద్దులకు మహిళలకు పేదలకు అన్న సమారాధన ,అల్పాహారం ,పండ్ల పంపిణీ, దుప్పట్ల పంపిణీ వంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించారు .కార్యక్రమంలో సుమారు 500 మందికి పైగా స స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించారు .కార్యక్రమంలో మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు .

## అత్యాచారం చేసిన మానవ మృగాలను ఉరితీయాలి

**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, అక్టోబర్ 3:** పశ్చిమ నియోజకవర్గం అసెంబ్లీ కాంగ్రెస్ యువజన అధ్యక్షులు సుశీల్ కుమార్ రాయ్ మాట్లాడుతూ యూపీలో దళిత మహిళపై అత్యాచారం చేసిన మానవ మృగాలను ఉరితీయాలని అన్నారు. కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీని పోలీసులు చాతీ పైన చెయ్యి వేసి తోసివేయడం అతి దారుణమైన విషయం దీనిని మా పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్యం దేశంలో ఒక కుటుంబానికి సమస్య వచ్చినప్పుడు పరామర్శించడం మన ధర్మం. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఇలా చేయడం అతి దారుణం అన్నారు. ప్రతిపక్షాలను పీడిత కుటుంబాన్ని కలవకుండా నిర్బంధం విధిస్తున్నారు. ఇంత జరుగుతున్నా దేశ ప్రధాని మోడీ గారు చూసి చూడనట్టు ఉన్నారు. చివరకు ఆమె మృతదేహాన్ని కూడా కుటుంబ సభ్యులకు అప్పజెప్పకుండా ఉత్తరప్రదేశ్ పోలీసులు స్వయంగా హైందవ సంప్రదాయానికి విరుద్ధంగా అర్ధరాత్రి పూట తగలబెట్టడం అన్యాయమన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పదవులో నుండి తక్షణమే తప్పుకోవాలని మా కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి డిమాండ్ చేస్తున్నాం.

### బడ్జెట్ లేకుండా నియామకాలు ఎలా చేశారు ?: రూపాకుల రవికుమార్



**విశాఖపట్నం, ఉత్తరం, వార్తావళి, అక్టోబర్ 3:** భారత ప్రధాని మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వము వైద్యులు, వైద్య సిబ్బందిని ,పారిశుధ్య పనివాళ్లను కోవిడ్ -19 వారియర్స్‌గా గుర్తించారు. కోవిడ్ వ్యాప్తి ఎక్కువగా ఉన్న సమయంలో రోగులతో నాణ్యమైన వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం వైద్యులు , వైద్య సిబ్బందిని ,పారిశుద్ధ్య పనివాళ్లను కాంట్రాక్ట్ పద్ధతిలో రెండు నెలల క్రితం నియమించినారు. ఈ సిబ్బంది ప్రాణాలు సైతం తెగించి కోవిడ్ రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. వీరిలో కొందరు కరోనా బారిన పడ్డారు. కొందరు మరణించారు. గత రెండు నెలలుగా వీరికి ప్రభుత్వము జీతములు ఇవ్వటంలేదు .వైద్యులు ,వైద్య సిబ్బంది డ్యూటీ సమయంలో కోవిడ్ కిట్లు ధరిస్తే, సుమారు 6 గంటల సమయము కనీసము మంచి నీళ్లు తాగటానికి వీలు ఉండదన్నారు. ప్రభుత్వానిదే .వీరు చేస్తున్న సేవలు గుర్తించి వీరి వేతన బకాయిలను వెంటనే ఇవ్వాలని మరియు వీరికి ఒక కోటి రూపాయల బీమా పథకమును అందజేయాలని ప్రభుత్వానికి రూపాకుల రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

## మాజీ మేయర్ సబ్బం హరి నివాసం వద్ద ఉద్రిక్తత



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, అక్టోబర్ 3:** మాజీ మేయర్ సబ్బం హరి నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. సీతమ్మధారలో సబ్బం హరి ఇంటి వద్ద ఉన్న కార్యాలయాన్ని జీవీఎంసీ తొలగించారు. ఇంటిని ఆనుకుని ఉన్న టాయిలెట్‌ను కూల్చుతున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కూల్చడంపై సబ్బం హరి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకు కూల్చుతున్నారో అధికారులు చెప్పడం లేదని అన్నారు. కూల్చివేతకు కారణాల్ని ఓ కాగితంపై రాసివ్వాలంటే... స్పందించడం లేదని తెలిపారు.తాను ఎటువంటి అక్రమాలకు తావు ఇవ్వనని హరి స్పష్టం చేశారు, గొంతు నొక్కాలని చూస్తే అది ఈ జన్మలో సాధ్యం కాదని అన్నారు.

## ఆర్థిక సంక్షోభంలో అన్నవరం సత్యదేవుని దేవస్థానం



**అన్నవరం, వార్తావళి, అక్టోబర్ 3 :** కరోనా ఎఫెక్ట్ సత్యదేవునిపై పడింది. అన్నవరం ఆదాయం సన్నగిల్లింది. కనీసం అద్యోగులు, సిబ్బందికి పూర్తిస్థాయి జీతాలు ఇవ్వలేక పోతున్నాయి. భక్తులు రాక ఆదాయం లేక ఆలయ నిర్వహణ కష్టతరంగా మారింది. మరీ ఆలయానికి ఆర్థిక సంక్షోభం తీరేదెలా అనే ఆలోచనలో అధికారులు సతమతమవుతున్నారు. సామూహిక సత్యనారాయణ వ్రతాలు, రత్నగిరి రూమ్‌ల అద్దెలు, దర్శనాల టికెట్లు, ప్రసాదాల అమ్మకాలు మరియు హుండీ ద్వారా ఆదాయాలు మెండుగా వచ్చేవి. ప్రస్తుతం కరోనా కారణం వల్ల అది సంక్షోభంగా మారింది. ప్రతి రోజు 25 నుంచి 35 లక్షల మధ్య ఆదాయం వచ్చేది. అది ప్రస్తుతం 3 లక్షలకే పరిమితమయ్యాయి. ఇప్పుడున్న ఆదాయం ఆలయ నిర్వహణకు సరిపోవడం లేదు. ఆలయంలో రెగ్యులర్, పొరుగు సేవలు కింద 720 మందికి పైగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ఇవన్నీ లెక్కలకు తీసుకుంటే దాదాపు నెలకు 3 కోట్లు అవుతుంది. ఇటీవల సత్యదేవుని దర్శనం కోసం దేవదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆలయానికి వచ్చారు. ఉద్యోగులు తమకు పూర్తి స్థాయిలో జీతమివ్వాలని కోరగా మంత్రి ఈవోను నిలదీసారు. దీంతో స్వామివారి మీద ఉన్న డిపాజిట్లను విత్ డ్రా చేస్తే అందరికి పూర్తి జీతాలు ఇవ్వగలుగుతామని తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి దేవదాయశాఖ కమిషనర్‌కు లేఖ రాయాలని ఈవోకు తెలిపారు. అయితే ఈ విషయంపై కమిషనర్ ఎలాంటి ఆదేశాలు ఇస్తారో అని అధికారులు, సిబ్బంధి ఎదురు చూస్తున్నారు.

Printed, Published and Owned by B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh.
Editor B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh. Email : bulusu009@gmail.com, Cell : 8500159006